# 2

# యేసును గూర్చి మనం ఎలా తెలుసుకోగలం? (1)

మనం గనుక యేసును గూర్చి చారిత్రాత్మకమైన ప్రశ్నలు అడగాలనుకొంటే మనం ఏ ఏ మూలాధారాలున్నాయో ఎలాంటి సమాచారాన్ని అందిస్తున్నాయో అన్న విషయాలను కనుక్కోవాలి. ఈ మూలాధారాలన్ని యేసును గూర్చి పేర్కొనబడిన పురాతన వ్రాత ప్రతుల రూపంలోవున్నాయి, బాహ్య సంబంధమైన రుజువులకోసం మనం క్రైస్తవేతర మూలాధారాలతో ప్రారంభిద్దాం.

అనేక పురాతనపు క్రైస్తవేతరుల మూలాధారాలు యేసును గురించి చెప్పడం లేదు. ఇది మనకెంతో ఆశ్చర్యం కలిగించవచ్చు, ఎందుచేతనంటే, ఈ రోజున యేసు లోకానికి విస్తృతంగా తెలిసియున్నాడు. యేసు జీవించిన కాలంలోను ఆయన తర్వాత కాలంలోను చరిత్రకారులు రచయితలు ఆయనను అంతగా పట్టించుకోలేదు ఎందుకు? దానికి సరైన జవాబేమిటంటే యేసు ఎక్కడో మారు మూల ప్రాంతంలో జీవించాడు, మరణించాడు అందువల్ల. ఆయన సమకాలికులకు సైతం ఆయనంటే తెలియదు. ఆయన రోమా సామ్రాజ్యంలోని ఒక మారుమూల ప్రాంతంలో ఒక బీద యూదుల కుటుంబంలో జన్మించాడు. వాస్తవానికి ఆయన తన స్వంత ప్రాంతంలో (స్వగ్రామం) నుండి ఎటు వెళ్ళలేదు, బాల్యంలో హేరోదు హంతక చర్యలకు దూరంగా ఆయనను ఆయన తల్లిదండ్రులు ఐగుప్తుకు తీసుకొని వెళ్ళినారు (మత్తయి 2:13-15). ఆయన మరణానికి కారణం కొన్ని సంఘటనలు చుట్టుకొనియున్నాయని, దారితీశాయని కొందరికి తెలుసు, అదేమనగా యూదులు అనబడినవారు యూదేతర అనగా యూదులు కాని సమకాలికులను ఎంతో హీనంగా తక్కువ వాళ్ళంగా చూచారు. వీరిరువురి వర్గాల మధ్య విభేదాలే ఆయన మరణానికి కారణమయ్యాయి. అందువల్ల పురాతన రచయితలు ఆయనను గురించి గమనించలేదని, పట్టించుకోలేదని మనకు ఆశ్చర్యం కలగడం లేదా? యింకా అంతకంటె మనకు అచ్చెరువు కలిగించే విషయమేమంటే, అసలు వాళ్ళలో ఎవరైనా ఆ పని చేశారా అని.

ఎలాగైతేనేం, కొందరు ఆయనను గమనించారు. వీరు రెండు తరగతులకు చెందినవారు: మత వ్యతిరేక రచయితలు (వారు క్రైస్తవులు కారు లేక యూదులు కారు) మరియు యూదుల రచయితలు.

### యేసును గూర్చి మత వ్యతిరేక మూలాధారాలనుండి

టాసిటస్ అనేవాడు క్రీ.శ. రెండవ శతాబ్దపు రోమా దేశపు చరిత్రకారుడు. 115వ సంవత్సరంలో ఈ క్రింది వివరాలు వ్రాశాడు. క్రీ.శ. 64వ సంవత్సరంలో రోములో గొప్ప అగ్ని ప్రమాదం సంభవించింది. దాని గురించి వచ్చిన పుకార్లు ఏంటంటే, నీరో చక్రవర్తి ఆ అగ్ని రాజబెట్టమని ఆజ్ఞాపించినందున అది జరిగింది:

> మానవ రీత్యా చేసిన ప్రయత్నాలు, చక్రవర్తి యిచ్చిన అనేక విలువైన బహుమానాలు, ఆయా దేవుళ్ళ యొక్క అనుగ్రహం పొందడానికి ఎన్ని త్యాగాలు చేసినా ఈ దహనకాండం ఒక్కరి ఆజ్ఞవలన సంభవించింది అన్న నిజాయితీలేని నమ్మకాన్ని కొట్టిపారవేయలేక పోతున్నారు. నీరో దాన్ని కప్పిపుచ్చుకోడానికి ఎంతో అమాయకులైన క్రైస్తవులమీద దాన్ని మోపినాడు [*flagitia*], వారు క్రైస్తవులుగా అయినందుకు వారిని ఒక అసహ్యమైన తరగతిగా భావించి బహుగా హింసించినాడు. క్రిస్టిస్ అనే పేరునుండి క్రిష్టియన్స్ ఉద్భవించింది. ఆ పేరున్నది ఏదైనా ఎవరైనా సరే తిబేరికైసరు వారి పాలనలో మహా శ్రమలను హింసను ఎదుర్కొన్నారు. ఇతడు పొంతిపిలాతు యొక్క కార్యనిర్వాహకుడు. ఇతడు మరీ మూఢనమ్మకాలుగల వ్యక్తి కూడ. బహుశ కొంత కాలం వరకు అతని కార్యాలను అదుపుచేయడం జరిగింది. కాని యూదయ ప్రాంతంలో మరలా స్వల్పంగా ప్రారంభమై అలా రోమా సామ్రాజ్యం అంతా హింసా కాండ ప్రబలినది. చివరకు బహు నీచాతినీచమైన సిగ్గు కలిగించే సంఘటనలు జరిగే కేంద్రంగా చూచి ప్రపంచమంతా విస్తుపోయింది. తర్వాత ఈ పొరపాటు చేశామని ఒప్పుకున్నవారందరిని అరెస్ట్ చేయడం జరిగింది. ...[1]

టాసిటస్ అనేవాడు క్రైస్తవులకు అభిమాని కానేకాదు. కాబట్టి అతడు యేసు పక్షంగాగాని, ఆయన అనుచరుల పక్షంగా గాని పక్షపాతం చూపించాడని అతన్ని నిందించడానికి వీల్లేదు. ఎలాగైతేనేం అతని రచనల్లోనుండి యేసును గూర్చిన సమాచారాన్ని మనం సేకరించవచ్చు. అది క్రొత్త నిబంధనలో ఉన్నదని చూడవచ్చు కూడ: అతడు "క్రిస్టస్" అని పిలువబడతాడు. ("క్రీస్తు" అనే మాటకు ఇది లాటిన్ మూల పదం), "తిబెరికైసరు ఏలుబడిలో ..." (లూకా 3:1) యేసుని సిలువ వేయుట నిర్వహించబడింది మరియు యేసుకు శిక్ష విధించినవాడు. ఆ సమయంలో యూదయకు గవర్నరుగావున్న "పొంతిపిలాతు" అని వ్రాయబడింది. ఇదంత క్రొత్త నిబంధనలో చెప్పినట్లుగానే ఉన్నది.

సుటోనియస్ అనే చరిత్రకారుడు క్రీ.శ. మొదటి శతాబ్దం చివరిలో రెండవ శతాబ్దం ఆరంభంలో జీవించాడు. అతడు యేసును గూర్చి అంతగా చెప్పలేదుగాని, ఒక విషయాన్ని మాత్రం వెల్లడి చేశాడు. అది క్లాడియస్ చక్రవర్తి క్రీ.శ. 49వ సంవత్సరములో విడుదల చేసిన రాజ శాసనంలో ఉంది: "క్రిస్టోస్" అనేవాని ప్రోద్భలంవల్ల ఎంతో అలజడి రేపినందున, [క్లాడియస్] వారిని రోమునుండి వెళ్ళగొట్టినాడు.[2] "క్రిస్టోస్" అనే దానికి గ్రీకు పదం *chrestos* అంటే, "దయ, ప్రేమ" అని అర్థం. వాస్తవానికి సుటోనియస్ అనేవాడు "యేసు" క్రీస్తును గురించి చెడుగా అవగాహన చేసుకున్నాడు. ("క్రిస్టోస్" అనే మాటకు హెబ్రీ పదం *mashiach* అనగా అభిషేకించబడినవాడు "మెస్సీయా" అని అర్థం.) ఒక విషయమైతే మనం నికరంగా చెప్పలేం, సుటోనియస్ అనేవాడు రోమా యూదులు, యూదా క్రైస్తవుల మధ్య జరుగుతున్న పోరాటాలు "క్రిస్టోస్" అనే అతను ప్రోద్భలం ద్వారా జరుగుతున్నాయని తీవ్రంగా అర్థం చేసుకున్నాడు. యూదుల అంతరంగిక కలహాలను గురించి రోమీయులు అంతగా ఆలోచించలేదు. అసలు ఏమి జరిగిందో అని కనుక్కోడానికి ప్రయత్నించినా వారు దాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారు (అపొస్తలుల కార్యములు 23:26–30; 25:13–22). సుటోనియస్ అనేవాడు ఎక్కువగా చెప్పకపోయినప్పటికి యేసును గూర్చిన కొంత అవగాహన కల్గించాడు. వాస్తవానికి అసలు యేసు ఎవరో అనే తలంపు గాని ఊహగాని అతనికి స్పష్టంగా లేనేలేదు.

మరొక మత వ్యతిరేక మూలాధారం యింకా యింకా ఆసక్తికరంగావుంటుంది. క్రీ.శ.

112లో ప్లినీ అనేవాడు, రోమా సామ్రాజ్యంలో బితునియకు గవర్నరు. అతడు చక్రవర్తియైన ట్రాజాన్‌కు ఉత్తరం రాస్తూ, క్రైస్తవులు అని నిందించబడేవారితో అతడు ఎలా వ్యవహరించాలో అన్న విషయాన్ని చెప్పినాడు. (అప్పటి చరిత్రలో క్రైస్తవ మతం ఎంతో చట్టవిరుద్ధమైనదని భావించారు. ఎందుకంటె క్రైస్తవులు ఆ చక్రవర్తియొక్క విగ్రహానికి మ్రొక్కుబళ్ళు చెల్లించడం లేదు కాబట్టి.) వారు చంపబడాలని అతడు వారిని నెట్టివేయడం లేక వారిని తన దగ్గరకు వస్తే కేవలం వారిని నిందించడం చేయడానికేనా? ఈ ఉత్తరానికి టార్జన్ జవాబు వ్రాస్తూ రెండవ విధానాన్నే అనుసరించాలని అదేశించాడు. ప్లినీ వ్రాసినటువంటి ఈ ధీర్ఘమైన ఉత్తరంలో ఒక్క చిన్న సేకరణ ఎంతో ఆసక్తికరమైన వివరణగా చరిత్ర పుటలో నిలిచిపోయింది. క్రైస్తవులు ఆరాధనా కూడికను ఈ విధంగా వివరించాడు,

> ... క్రైస్తవులంతా ఒక ప్రత్యేక దినాన్ని ఏర్పాటు చేసుకొని చాలా పెందలకడ వెలుగు రాకముందే సమాజంగా సమకూడతారు. ఒక దేవునికి ఆరాధణ గీతాలు పాడినట్లు యేసును ఆరాధిస్తారు. ఒక చరణం తరువాత మరొక చరణం మార్చి మార్చి ప్రత్యామ్నాయ సంగీతం పాడతారు. ఎంతో పరిశుద్ధమైన జీవితం జీవించడానికి శపథం చేస్తారు. ఏ చెడు కార్యం చేయకూడదని, ఎవరిని ఏ విధంగా మోసం చేయకూడదని, దొంగిలికూడదని, వ్యభిచారంచేయకూడదని, మాట తప్పకూడదని, నమ్మినవారిని మోసం చేయకూడదని. తర్వాత వారు ఎవరి యిళ్ళకు వారు వెళతారు. అది వారి ఆచారంగా చేస్తారు. తిరిగి మరలా సమావేశమవతారు, అందరూ సహవాసంగా భోజనం చేస్తారు. ఆ భోజనం కూడ ఎంతో సామాన్యమైన సాధారణమైన నిరాడంబరమైన భోజనం. ఏది ఏలావున్నా ఈ సమావేశాలు వారు ఒక్కసారిగా నిలిపివేశారు. ఎవరికివారు దూరంగావున్నారు. దీన్నంతటికి కారణమేమంటే, నేను మీ ఆజ్ఞ ప్రకారం, ఎవరూ రాజకీయ సభలు, సమావేశాలు, సమైఖ్యల ఏర్పాటు చేయకూడదన్న శాసనాన్ని నేను జారిచేసినప్పటినుండి వారు సమావేశమవడం లేదు.[3]

ప్లినీ అనేవాడు "క్రీస్తును" పేరు పెట్టి ప్రస్తావించిన సందర్భం, క్రైస్తవులు ఈ రోజున కూడ ఆయనను "ఒకే దేవునిగా" ఆరాధిస్తారు. దీని ద్వారా మనకు ఏమని అర్థమవుతుందంటే, యేసు యొక్క దైవత్వం అనే ఆలోచన ఈ మధ్య కాలంలో తలెత్తిన విషయం కాదని. మొదటి శతాబ్దపు క్రైస్తవులు క్రీస్తును నమ్మడమంటే, వారు నీతి యుక్తమైన జీవితాలు జీవించబద్దులైయున్నారని స్పష్టంగా ఎరిగియున్నారు. "క్రీస్తును" గూర్చి ప్లినీగారు ప్రస్తావించింది ఈ ఒక్క పర్యాయమే కాదు, ఆయన ఉత్తరంలో యింకా ఆయా సందర్భాల్లో వ్యక్తం చేశాడు. మరో చోట: ప్రజలు వారి మీద నిందారోపణలు వచ్చినప్పుడు, శిక్షను తప్పించుకోడానికి వారు "క్రీస్తును శపించారు."

యిద్దరు మత వ్యతిరేక రచయితలు కూడ యేసును గూర్చి ప్రస్తావించారు. వారెవరనగా సమోసటాకు చెందిన సెల్‌సస్, లూసియస్ అనేవారు, వీరికి క్రైస్తవ్యం అంటే ఎలాంటి ఆధారాభిమానాలు లేవు. సెల్‌సస్ వ్రాసిన గ్రంథం *నిజమైన వాగ్వాదం* (క్రీ.శ. 177-78). ఈ విషయం మనకు మూడవ శతాబ్దపు క్రైస్తవ వ్యాఖ్యాతయైన ఓరిజన్ యొక్క రచనల ద్వారా తెలుస్తుంది. ఈ ఓరిజన్ యొక్క ఉద్దేశం ప్రకారం సెల్‌సస్ ఒకసారి యూదునికి యేసుకు మధ్య జరిగిన సంభాషణను వెలుగులోకి తెస్తు, యూదుడైన యేసు కన్యకకు జన్మించలేదని వాదించాడు (మత్తయి లూకా సువార్తలు స్పష్టం చేస్తున్నట్టుగా) ఇది చాలక యింకా ఏమంటున్నాడంటే మరియు ఒక వేశ్య ఆమె "పేంతరా" అనే ఒక సైనికుని ద్వారా గర్భందరించింది అని.

అసలు ఈ పేంతరా అనే పేరు గ్రీకు పదం "virgin" (*parthenos*) మీద జరిగిన తర్జన భర్జనలో వచ్చిన మార్పులు. పేంతరా అంటే వాస్తవానికి "కన్యక" అని అర్థం. యేసు ఐగుప్తులో మంత్రతంత్రాల్లో అర్హీ పొందినాడని ఆ తర్వాత పాలస్తీనాకు వెళ్ళి తాను ఒక దేవుణ్ణే అని ప్రకటించుకున్నాడని సెల్‌సస్ అంటాడు.

క్రీ.శ. 115–200 మధ్యకాలంలో జీవించిన లూసియన్ అనేవాడు క్రైస్తవులు యేసును ఎంతో గౌరవించారని, ఒక దేవుడుగా పూజించారని వ్రాశాడు. యింకా మరొక వచనాన్ని తన అనుకూలత కోసం అర్థాన్ని తారుమారు చేస్తూ "పాలస్తీనాలో సిలువ వేయబడిన వ్యక్తి చేసిన తప్పేమంటే అతడు క్రొత్త మతాన్ని ప్రపంచంలో ప్రవేశింపజేయడమే"[4] అని వ్రాశాడు. అసలు సిలువ వేయబడిన వ్యక్తి యేసు ఔనా కాదా కూడ లూసియన్‌కు తెలుసునా తెలియదా అన్న విషయం కూడ తెలుసుకోలేక పోతున్నాం. యిక్కడ సెల్సస్, లూసియన్‌లు క్రైస్తవ్యం గురించి కాని క్రీస్తును గురించి కాని అసలు పట్టించుకున్నారో లేదో కాని, వారి రచనలైతే యేసు ఈ లోకంలో జీవించిన వ్యక్తి అని మాత్రం నికరంగా సాక్ష్యమిస్తున్నాయి.

## యేసును గూర్చి యూదుల గ్రంథ మూలాధారాలు

యూదుల యొక్క పేరుగాంచిన పురాతన రచయిత క్రీ.శ. మొదటి శతాబ్దం చివరి భాగంలో జీవించిన జోసీఫస్ అనునతడు, యూదుల చరిత్ర గ్రంథ వివరాలు మరియు క్రొత్త నిబంధన ఈ రెండే యేసు కాలంలోని యూదా మతం గురించి తెలుసుకోడానికి ప్రాముఖ్యమైన మూలాధారాలుగా నిలిచాయి. అతని రచనల్లోని ఇరవైయ్యో సంపుట *యూదుల Antiquities of the Jews* అనేదాంట్లో క్రీ.శ. 93–94, ప్రధాన యాజకుడైన అననీయ (అన్నాస్) గురించి వ్రాశాడు:

> అందువల్ల అతడు సన్హెడ్రిన్ సభ న్యాయవాదుల్ని సమావేశపరచి, క్రీస్తు అనికూడ పిలువబడుచున్న యేసు యొక్క సహోదరుడైన యాకోబును వారి ముందుకు తీసుకొనివచ్చాడు! అతనితో యితరులను కూడ తీసుకొనివచ్చాడు. వారు ధర్మశాస్త్రాన్ని ఉల్లంఘించారని వాళ్ళను రాళ్ళతో కొట్టవలసిందిగా వారినప్పగించాడు.[5]

యిక్కడ మనం గ్రహించాల్సిన విషయమేమంటే, జోసీఫస్‌కు యేసు అని యివ్వబడిన పేరు మరియు ఆయనను "క్రీస్తు" (మెస్సీయ్య) అని పిలిసినది కూడ తెలియును. అతడు యింకొక విషయాన్ని కూడ స్పష్టంచేశాడు. అదేమంటే క్రొత్త నిబంధనలో చెప్పబడినట్లు యేసుకు యాకోబు అనబడే సహోదరుడు కూడవున్నాడని (మత్తయి 13:55; గలతీయులకు 1:19).

ఈ *ప్రాచీన ప్రతులు* (*Antiquities*) అనే గ్రంథంలో జోసీఫస్ యేసును గూర్చి చూపించిన రెండవ సూచన ఎంతో వివాదాస్పదంగా ఉన్నది:

> ఆ రోజుల్లో ఈ సమయానికి ఒక *జ్ఞానవంతుడైన వ్యక్తి అని ఎవరినైనా పిలవాలంటే ఆ వ్యక్తి ఆయనే.* ఆయనెన్నో అద్భుతకార్యాలు చేసేవాడు మరియు సమర్థవంతుడైన బోధకుడు. ఆయన బోధలు ఎంతో సంతోషంతో అంగీకరించేవారు. ఆయన అనేకులైన యూదులను గ్రీకులను ఆకర్షించాడు, ఆకట్టుకున్నాడు. *ఆయనే మెస్సీయ.* మనలోని అంత్యంత ముఖ్యమైనవారు సైతం నిందారోపణలు ఆయన మీదవేయడం నిందించడం సిలువవేయుడి అంటూ నినాదాలు చేస్తుంటే ఆయనను పిలాతు సిలువకు అప్పగించాడు. అయినప్పటికి ఆయనను ప్రేమించినవారు వారి ప్రభావములను ఆయనమీద చూపడానికి మానుకోలేదు.

ఆయన మరణించిన తర్వాత మూడవ దినమున మరలా లేచి వారందరికి కనబడినాడు, *జరగబోయేదంతా ముందుగానే దేవుని ప్రవక్తలు ప్రవచించారు. అంతేగాక యింకా ఆయనను గురించి లెక్కలేనన్ని అద్భుతమైన విషయాలు కూడ ప్రవచించారు.* ఆయన పేరున పిలువబడే క్రైస్తవులనబడే జాతి ఈ రోజువరకు నిలిచేయున్నది.[6]

అతని గ్రంథంలో చెప్పబడిన ఈ భాగం వివాదాస్పదంగా ఎందుకు నిలుస్తుందంటే యేసు ఒక మానవతీతుడని, ఆయన ఇశ్రాయేలీయుల మెస్సీయ అని అంతేగాక మరణం నుండి తిరిగిలేచాడు అన్న విషయాలే. యిక్కడ జోసెఫస్ క్రైస్తవుడు కాడు అందుచేత అతడు ఈ విషయాలు నమ్మలేకపోయాడు. మనమిక్కడ కలిగియున్నది జోసీఫస్ ద్వారా స్వయంగా వ్రాయబడింది. యేసును గురించి చెప్పబడింది ఎంతో న్యాయమైన, వాస్తవమైన వివరణలు కాని అది ఒక క్రైస్తవుడు అనబడిన ప్రచురణల సంపాదకుని ద్వారా సరిసవరణలు చేయబడిన భాగముకూడ. ఈ విభాగాన్ని మరలాచదివి దాంట్లో కావాలని బహిరంగం చేసిన భాగాలను తొలగించినప్పటికీ, జోసీఫస్ అసలు ఏ సంగతులు వ్రాశాడో అవి పూర్తి వాస్తవాలుగా మీరు గుర్తించగలరు. ఎలావున్నా యిక్కడ ప్రాముఖ్యమైన విషయమేమంటే ఒక అవిశ్వాసి అన్యుడు అనబడిన జోసీఫస్ సైతం యేసును గూర్చిన వాస్తవాలెన్నో వ్రాశాడు, వాటినే సువార్తలు కూడ పేర్కొన్నాయి: ఆయన ఒక బోధకుడు (లూకా 18:18), ఆయన తన అనుచరులను యూదులనుండియు అన్యజనులనుండియు ఎంచుకున్నాడు (యోహాను 12:20, 21) యూదా నాయకుల “సూచనల” మేరకు పిలాతు ద్వారా ఆయన “శిక్షించ” బడినాడు (మత్తయి 27:1, 2), ఆయన సిలువ వేయబడినాడు (మత్తయి 27; మార్కు 15; లూకా 23; యోహాను 19). జోసీఫస్ యింకో విషయాన్ని కూడ స్పష్టంచేశాడు. క్రీస్తు యొక్క అనుచరులు యూదా సమాజంలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారు “క్రైస్తవులని” పిలువబడినారు (అపొస్తలుల కార్యములు 11:26; 1 పేతురు 4:16). అది అంతాకూడ ఎంతో శ్రేష్ఠమైన సమాచారం.

యేసుకు సంబంధించిన మరో ఆసక్తివంతమైన సమాచారం జోసీఫస్ వెలుగులోనికి తెచ్చాడు. ఎంతోమంది చరిత్రకారులు, బాప్తిస్మమిచ్చు యోహాను గురించి వ్రాశారు.[7] అతడు యూదులను నీతి నియమాలను పాటించాలని ప్రోత్సాహపరచిన వ్యక్తి, అతడు న్యాయాన్ని, దైవభక్తిని మరియు బాప్తిస్మాన్ని గురించి బోధించిన వ్యక్తి. ప్రజల్లో యితనికున్న పేరుప్రతిష్టలను చూచి హేరోదు అంతిపాస్ యోహానును బెదిరించాడు (మార్కు 6:19, 20). తర్వాత అతడు యోహానును చెరపట్టి శిక్షించాడు. జోసెఫస్ అందించిన సమాచారమంతా, యోహాను గురించి అతని బోధల గురించి క్రొత్త నిబంధన ఏమని చెబుతుందో దానితో సమానంగావుంది. యేసుతో యోహానుకున్న సంబంధాన్ని గురించి జోసీఫస్ అంతగా వివరించలేదు అనేదంత ముఖ్యం కాదు.

యేసును గురించిన వివరాలు అందించిన మరో ప్రాముఖ్యమైన యూదయ మూలాదారాలు టాల్మడ్ అని పిల్వబడుచున్న ప్రతులు – ఇవన్ని క్రీ.శ. 5వ శతాబ్దంనుండి 6వ శతాబ్దం మధ్యకాంలో వ్రాయబడినవి. అంతేగాక ఆ రచనల్లో రబ్బీలు (బోధకులు) పేర్కొన్న నియమ నిబంధనలు చేసిన వ్యాఖ్యలు అంతకుముందు ఒక యుగానికి ముందే వ్రాయబడినవి. యేసును గూర్చి చేయబడిన అనేక వ్యాఖ్యలు ఆయనను ఒక అద్భుతాలు చేయు వ్యక్తిగా వర్ణించాయి, కాని వాస్తవానికి ఆయనొక మంత్రగాడన్న అవగాహన అందరిలో ఉంది. ఈ టాల్మడ్ రచయితలు యేసు అనే వ్యక్తి లేడనిగాని, అద్భుతాలు చేయలేదనిగాని

అంటే ఒప్పుకోరు, కాని ఆయన శక్తి అంతటికి మూలాధారం దేవుడేనని ఒప్పుకోరు (మార్కు 3:22).

### ఈ మూలాధారాలను గురించిన అభిప్రాయాలు

యిక్కడ యేసును గూర్చి మత వ్యతిరేకులకు మరియు యూదులకు సంబంధించిన మూలాధారాల గురించి మనం ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేయగలం?

(1) *అవన్ని ఆయన నిజంగా జీవించినవ్యక్తి అని స్పష్టం చేస్తున్నాయి.* రోమీయులు యూదులు చరిత్రకారులు అందించిన రుజువులమేరకు యేసు జీవించాడని తెలుస్తుంది. యేసు జీవించలేదని కొందరనడం అప్పుడప్పుడు మనం వినివుంటాము, లేదా ఆయన నిజంగా జీవించాడనడానికి చరిత్ర ఆధారాలవల్ల తెలుసుకోలేం అని కూడ అంటుంటారు. ఈ విధంగా వాదించేవారు ఒకవేళ అమాయకత వలనైనా ఆ రుజువులను కాదంటుండవచ్చు లేదా వంచనతో సంకుచిత మనసుతో ఈ రుజువులను అంగీకరించకపోవచ్చు.

(2) *సువార్తలో యేసును గురించి చెప్పబడిన అనేక వాస్తవాలను ఈ ఆధారాలు ఖరారు చేస్తున్నాయి.* యేసు క్రీ.శ. మొదటి శతాబ్దంలో పాలస్తీనాలో జీవించాడన్న సత్యాన్ని స్థిరపరుస్తాయి, మరియు ఆయనకు యాకోబు అనే పేరుగల సోదరుడున్నాడనియు, యూదా నాయకులు ఆయనను చంపాలని పట్టుబట్టినారని, అప్పటి రోమా రాజ్య గవర్నరు పిలాతు పరిపాలనలో ఆయన సిలువ వేయబడినాడని తెలుస్తుంది, ఇంకా ముందుకెళితే ఆయన ఒక బోధకుడని కూడ వారు ధృవీకరిస్తున్నారు, ఆయన సేవాకాలమంతా అనేక మహాత్యాలు సూచక క్రియలతో నిండుకొనివుందనియు, ఆయన అనుచరులు ఆయనను మెస్సీయగా భావించారని, దేవునిగా ఆరాధించారని, ఆయన అనుచరులు "క్రైస్తవులు" అని పిలువబడినారని వ్రాశారు. కొందరు క్రైస్తవులుకాని వారి దగ్గరనుండి అందిన మూలాధారాల్లో సువార్తలో లేని అదనపు సమాచారం యివ్వడం లేదు కాని వారు క్రొత్త నిబంధన వివరాలను ఈ వివరాలతో బలపరుస్తున్నారు, అందుచేత పక్షపాత దృష్టితో క్రైస్తవత్వానికి అనుకూలంగా సమాచారాన్ని అంధించకున్నప్పటికి మూలాధారాలను బట్టి చూస్తే విశదమవుతుంది.

---

సూచనలు

[1]Tacitus *Annals* 15.44.2-8. [2]Suetonius *Claudius* 25.4. [3]Pliny *Letters* 10.96. [4]Lucian *The Passing of Peregrinus* 11. [5]Josephus *Antiquities* 20.9.1. [6]Ibid., 18.3.3. (Emphasis mine.) [7]Ibid., 18.5.2.